మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 38 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad





## రిజర్వేషన్ల ఎత్తివేత మా ఎజెండాలో లేదు

### - ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సంఘ్ పరివార్ తొలి నుంచి రాజ్యాంగం నిర్ధేశించిన అన్ని రిజర్వేషన్లకు మద్దుతగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ఆరెస్సెస్ రిజర్వేషన్లకు అనుకూలమైనా కొందరు సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలతో దుష్ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు. ఆరెస్సెస్ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఓ వీడియోను కొందరు సర్క్యులేట్ చేస్తున్నారని, ఇది పూర్తిగా అవాస్తమని తోసిపుచ్చారు. రాజ్యాంగం ప్రకారం అమల్లో ఉన్న రిజర్వేషన్లకు తామెన్నడూ వ్యతిరేకంగా మాట్లాడలేదని మోహన్ భగవత్ పేర్కొన్నారు. అవసరమైనంత కాలం రిజర్వేషన్లు కొనసాగించాల్సిందేనని ఆయన తేల్చిచెప్పారు.

# తెలంగాణకు ఏం చేశారు

**- బీజేపీకి 400 సీట్లిస్తే రిజర్వేషన్ల రద్దే.. - ఆ దిశగా ప్రధాని మోదీ కుట్రలు**
**- తెలంగాణ ఏర్పాటును అవమానించిన భాజపాను తరిమికొట్టాలి**
**- విభజన హామీల్లో ఏ ఒక్కటి సైతం నెరవేర్చని కేంద్రం - మరోసారి ప్రజలను మోసం చేయడానికి దొంగజపం - జీహెచ్ఎంసీ ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్ధానాలను బండి సంజయ్ గుర్తుకు తెచ్చుకోవాలి - ఎల్బీనగర్ కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
పార్లమెంట్‌లో తెలంగాణ ఏర్పాటును అవమానించిన బీజేపీని, రాష్ట్రం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. విభజన హామీల్లోని ఏ ఒక్కటి సైతం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆయన దుయ్యబట్టారు. ఓడిపోయిన తర్వాత కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకువచ్చారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. మరోసారి ప్రజలను మోసం చేయడానికి దొంగజపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లలో గెలిస్తే, రిజర్వేషన్లను రద్దు చేసి ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సిద్ధంగా ఉన్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఇవాళ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని ఎల్బీనగర్, వనస్థలిపురం రైతుబజార్ వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పార్లమెంట్‌లో తెలంగాణ ఏర్పాటును అవమానించిన బీజేపీని రాష్ట్రం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రశ్నించే గొంతుక ఉండాలని భావించి, గత ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి తనను ఎంపీగా గెలిపించారని, సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి ప్రజల ఆశీర్వాదంతో ఎంపీని అయ్యానని, తర్వాత పీసీసీ అధ్యక్షుడిని అయ్యానని పేర్కొన్నారు. అందరి ఆశీర్వాదంతో ఇవాళ సీఎంగా ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. మల్కాజ్‌గిరి ఎంపీ నియోజకవర్గం పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవలేదని, మల్కాజ్‌గిరి నియోజకవర్గం సమస్యలను నా దృష్టికి తీసుకువచ్చే వాళ్లు లేరని సీఎం రేవంత్ పేర్కొన్నారు. నాగోల్ నుంచి విమానాశ్రయం వరకు మెట్రో విస్తరించే బాధ్యత తనదేనని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రో విస్తరిస్తామని స్పష్టం చేశారు. 9 ఏళ్లుగా మంత్రిగా ఉన్న ఈటల ఎప్పుడైనా ఎల్బీనగర్‌కు వచ్చారా? అని ప్రశ్నించారు. నాకు మోదీ తెలుసు అని చెప్పే ఈటల రాజేందర్, ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించారా? అని నిలదీశారు. జీహెచ్ఎంసీ ఎన్నికలప్పుడు బండి సంజయ్ ఇచ్చిన వాగ్దానాలను గుర్తుకు తెచ్చుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. వరదల్లో బండి పోయిన వారికి బండి ఇస్తామన్నారు. మరి ఇచ్చారా? అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రానికి ఎంతో నష్టం చేసిందని దుయ్యబట్టారు. మెట్రో ప్రాజెక్టు అడిగితే, బీజేపీ నేతలు జై శ్రీరామ్ అంటున్నారని, రాష్ట్రానికి నిధులు అడిగితే హనుమాన్ జయంతి నిర్వహించాముంటున్నారని ఎద్దేవా చేశారు. గుడిలో ఉండాల్సిన దేవుడిని బీజేపీ వాళ్లు రోడ్ల మీదకు తెచ్చారని సీఎం రేవంత్ దుయ్యబట్టారు. ఇన్నేళ్లు మనం శ్రీరామనవమి, హనుమాన్ జయంతి జరుపుకోలేదా? అని ప్రశ్నించారు. షెడ్డుకు పోయిన కారు తుప్పు పట్టిపోయిందని, అది మళ్లీ రాదంటూ ధ్వజమెత్తారు. ఓడిపోయి ఉద్యోగం పోయినంక కేసీఆర్‌కు ప్రజలు గుర్తుకు వచ్చారని, మరోసారి ప్రజలను మోసం చేసేందుకు దొంగజపం చేసే కొంగ బయలుదేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ, కేసీఆర్ కలిసి గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 పెంచారని,

మిగతా 2లో..

## సీట్లు ఇస్తే కేంద్రంలో బీఆర్ఎస్ కీలక పాత్ర

- ఈ సారి కేంద్రంలో వచ్చేది హంగే.
- బీజేపీ ప్రమాదకరమైన పార్టీ
- కాంగ్రెస్, భాజపా నాయకులు మాటలు నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్ పాలనలో వరంగల్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేశాం
- వరంగల్, హన్మకొండలో ఆయన రోడ్‌షో కేసీఆర్



వరంగల్ (ప్రజా మంటలు):
బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో హంగ్ రాబోతుందని.. అందులో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషించబోతుందని కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్, హన్మకొండలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. 'ఈ రోజు ప్రచారం డంబాచారం. నరేంద్ర మోదీకి కూడా 200 సీట్లు దాటే పరిస్థితి లేదు. రోజూ పేపర్లలో వార్తలు వస్తున్నయ్. ఈ మోఖాలో ఇవాళా.. తెలంగాణలో పార్లమెంట్ సీట్లన్నీ మనమే గెలిస్తే పేగులు తెగేదాకా కొట్లాడే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ పార్టీ. 14-15 ఎంపీలతో మనంపోతే.. కేంద్రంలోని హంగ్ పార్లమెంట్ వస్తే కీలకమైన పాత్ర పోషించే అవకాశం తెలంగాణకు ఈ రోజు ఉంది. మన గోదావరి కాపాడుకోవాలన్నా.. కృష్ణా నది కాపాడుకోవాలన్నా.. తెలంగాణకు రావాల్సిన నిధులు రాబట్టుకోవాలన్నా.. మన ప్రాజెక్టులకు జాతీయ హోదా రావాలన్నా.. నిరుద్యోగ సమస్య తీరాలన్నా.. మన బతుకులు బాగుపడాలన్నా.. ఖచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి. అదే క్షేమం' అన్నారు. 'రైతుబంధు పోయిందా? కరెంటు బంద్ అయ్యిందా? కోతలు వచ్చినయా? వడ్లు కొంటున్నరా? బోనస్ ఇస్తున్నారా? బోనస్ బోగస్ అయ్యిందా? ఇవన్నీ మోసాలు చేసిన తర్వాత గోదావరి ఎత్తుకుపోతా అనే బీజేపీకి గానీ.. వాగ్ధానాలను భంగం చేసిన కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది ? మేం అన్నీ మోసం చేసినా.. మళ్లీ మాకే ఓటేశారని అన్నీ పండవెడుతరు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచాలి. ఇవాళ తెలంగాణ ప్రజలు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల తరఫున పొట్లాడే పంచు ఎవరు? పోయిన ఎలక్షన్ల కిందపడగొట్టి.. మళ్లీ ఇప్పుడు పంచుకమ్మంటరు. నేనేనా? బీఆర్ఎస్సేనా? కొట్లాడుదామా? యుద్ధం చేద్దామా? గోదావరిని కాపాడుకుందామా? కృష్ణాను కాపాడుకుందామా? మళ్లీ బీఆర్ఎస్ గవర్నమెంట్‌లాగా రైతుబంధు

మిగతా 2లో..

# ఆర్ ఎస్ ఎస్ నిరాసక్తత బిజేపిలో పెంచిన ఆందోళన




- పదేళ్ళ అభివృద్ధిని చెప్పుకోలేని బిజేపి నాయకత్వం ?
- రెండవ దశలలో తగ్గిన ఓటింగ్
- తగ్గిన వోట్ల వల్ల ఎవరికి లాభం ?
- బిజేపి ప్రభావిత ప్రాంతాలలో తక్కువ శాతం పోలింగ్
- నిరాసక్తతగా బిజేపి కార్యకర్తలు
- ఫలించని మోడి హిందూ హిందూ ధృవీకరణ మంత్రం
- బిజేపి అధినాయకత్వం తీరుపై ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల తిరుగుబాటు
- రాజస్తాన్, బీహార్, ఉత్తర ప్రదేశ్ లలో గుబులు పెంచిన ప్రజలు

18 వ లోకసభకు జరుగుతున్న ఎన్నికల్లో 190 లోక సభ స్థానాలలో పోలింగ్ పూర్తయింది. గతంలో ఎంతో బలంగా ఉండి, అధిక స్థానాలు గెలుచుకొన్న రాజస్తాన్, బీహార్, ఉత్తర ప్రదేశ్ లో జరిగిన రెండు దశల పోలింగ్ లో ఓటింగ్ శాతం గత ఎన్నికల కంటే తక్కువగా నమోదు కావడం, ముఖ్యంగా బిజేపి గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలలో బిజేపి కార్యకర్తలు, ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు అంతగా ఉత్సాహం చూపడం లేదనే వార్తలు బిజేపి అధినాయకత్వాన్ని ఆందాలనకు గురిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ఎన్నికల్లో, బిజేపి మాతృ సంస్థ అయిన ఆర్ ఎస్ ఎస్ యాంటీ ముట్టనట్లుగా ఉందనే వార్తలు హిందీ రాష్ట్రాలలోని బిజేపి నాయకత్వాన్ని తొలచివేస్తుంది.

రెండు దశల పోలింగ్ తరువాత, మళ్ళీ అధికారంలోకి రావాలనుకొంటున్న బిజేపి డబుల్ ఇంజన్ నాయకత్వానికి, ఆర్ ఎస్ ఎస్ కు మధ్యలో అంతారం పెరగిందనే వార్తల నేపథ్యంలో పూర్తి విశ్లేషణ 3 వ పేజీలో ..

## కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్ జయశ్రీ

జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :
స్వతంత్ర అభ్యర్థిగా జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిచిన హనుమండ్ల జయశ్రీ %-% రఘు ఎమ్మెల్సీ జీవన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ తో రాజకీయ జీవితం ప్రారంభించిన జయశ్రీ, గత మున్సిపల్ ఎన్నికల సమయంలో మాజీ ఎం పి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమక్షంలో భారతీయ రాష్ట్ర సమితిలో చేరారు. కానీ ఆమెకు ఆ పార్టీలో సరియైన స్థానం దొరక, పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో టిక్కట్టు ఇవ్వకపోవడంతో, స్వతంత్ర అభ్యర్థిగా గేలిచి, ఇన్నాళ్ళూ అధికార పక్షానికి వ్యతిరేకంగా, మున్సిపల్ లో జరిగే అవినీతికి వ్యతిరేకంగా పోరాడారు. పరిస్థితులు మారి, భారాస రాష్ట్రంలో ఓడిపోవడం, మున్సిపల్ లో కౌన్సిలర్లు తిరుగుబాటు చేసి, ఎమ్మెల్యే అభీష్టానికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ పార్టీ సహకారంతో అడువాల జ్యోతి చైర్పసన్ గా ఎన్నిక తరువాత కూడా ప్రతిపక్షంలో నే ఉన్న జయశ్రీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ లో చేరి, జీవన రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు.



మొదటి పేజీ తరువాయి

# తెలంగాణకు ఏం చేశారు

రూ.1200 గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తున్నట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు."పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లలో గెలిస్తే, రిజర్వేషన్లను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ ఏర్పాటును అవమానించిన బీజేపీని, రాష్ట్రం నుంచి బహిష్కరించాలి" అని సీఎం రేవంత్ అన్నారు.

## సీట్లు ఇస్తే కేంద్రంలో బీఆర్‌ఎస్ కీలక పాత్ర

ఇచ్చుకుందామా? కంటి నిండా కరెంటును తెచ్చుకుందామా? ఇది జరగాలంటే సుధీర్‌కుమార్ గెలవాలి. మీరు నాకిచ్చే బలంతోనే కదా? కొట్లాడేది' అన్నారు.ఎన్నికల్లో ఓట్లుపడే సమయంలో గోదావరి నదిని ఎత్తుకుపోతా అని ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రభుత్వానికి నోటిఫికేషన్ పంపిండని.. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నోరుమూసుకొని పడి ఉందని బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. రోడ్‌షోలో భాగంగా హన్మకొండలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై మండిపడ్డారు.'ఇంతకు ముందు తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మాండంగా భూముల ధరలు పెరిగినయ్. రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా జరుగుతుండే. ఇప్పుడు డౌన్ అయ్యిందా ? పెరిగిందా?' అంటూ ప్రశ్నించారు. బంద్ అయ్యింది అంటూ జనం నినదించారు. 'అందులో బతికే వేల మంది ఇవాళ రోడ్లపై పడ్డారు. హైదరాబాద్, పెద్దపెద్ద నగరాల్లో గత ఐదునెలలుగా పర్మిషన్లు ఇస్తలేరు. పర్మిషన్లు ఇవ్వకపోవడానికి కారణం ఏందీ? తెలంగాణ రాష్ట్రంలో మనం టీఎస్ బీపాస్ తీసుకువచ్చాం. అప్లికేషన్ పెడితే 21 రోజుల్లో ఆటోమేటిక్‌గా పర్మిషన్ ఇవ్వాలి. అది చట్టం. ఇవాళ ఉన్న ముఖ్యమంత్రి, మంత్రివర్గం ఆ చట్టాన్ని ఉల్లంఘించి పర్మిషన్ ఇవ్వడం లేదు. ఎందుకో తెలుసా? వేరే రాష్ట్రాల్లో ఉన్నట్లుగా స్క్వేర్ ఫీట్ ఇంత అని కాంగ్రెస్ పార్టీకి లంచం ఇవ్వాలట. దాని కోసం మొత్తం ప్రగతిని ఆపేసి.. అభివృద్ధిని ఆపేసి పర్మిషన్లు ఇవ్వడం లేదు. పూర్తయిన బిల్డింగ్‌లకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదు. ఈ బండారం బయటపెడతాం. రేపే.. ఎల్లుండో ముందుకుపోతాం' అని స్పష్టం చేశారు.'ఈ ఎన్నికల్లో పోటీ చేసే ఇంకొక పార్టీ బీజేపీ పార్టీ. అది చాలా ప్రమాదకరమైన పార్టీ. దానికి ఎంతసేపు పంచాయితీలు పెట్టించుడు.. విద్వేషం తప్పా.. బీజేపీ ఎజెండాలో ప్రజల కష్టసుఖాలు ఉండవు. అందుకోసం యువకులను నేను కోరుతున్నా. వెర్రి ఆవేశం కాదు. పిచ్చి ఆవేశం కాదు. ఈ దేశం మీది. ఈ రాష్ట్రం మీది. రేపటి భవిష్యత్ మీది. ఈ విషయాలను ఊర్లు, బస్తీలు, గ్రామాల్లో చర్చ పెట్టాలి. బీజేపీ ఎజెండాలో ప్రజల కష్ట సుఖాలు ఉంటాయా? మోదీ వంద నినాదాలు చెప్పారు. బేటీ బచావో.. బేటీ పడావో. ఎక్కడన్న ఏమైనా వచ్చిందా? జన్‌ధన్ యోజనలో ఎవరి బ్యాంకులకైనా రూ.5లు వచ్చినయా? విదేశాలకెళ్లి నల్లధనం తెస్తా.. ఇంటికి రూ.15లక్షలు ఇస్తా అన్నడు. మరి ఇచ్చిండా? రూ.15లు కూడా రాలేదు. అమృత్‌కాల్ వచ్చిందా? అచ్చేదిన్ వచ్చిందా? అచ్చేదిన్ రాలేదు కానీ, సచ్చేదిన్ వచ్చింది' అన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో వరంగల్ బ్రహ్మాండంగా అభివృద్ధి చెందింది : కేసీఆర్

బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిందని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వరంగల్ జిల్లాలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. సమైక్య వాదుల పాలనలో జిల్లా అన్ని విధాలుగా వెనుకబడి పోయిందని, అజాం జాహీ మిల్లు ఆగమై పోయిందని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే జిల్లా అభివృద్ధిలో దూసుకుపోయిందని చెప్పారు.'సమైక్యవాదుల పాలనలో మన వరంగల్ జిల్లా అన్ని విధాలుగా వెనుకబడింది. అజాం జాహీ మిల్లు ఆగమైపోయింది. బీఆర్‌ఎస్ పాలనలో బ్రహ్మాండమైన కార్యక్రమాలు చేసుకున్నం. వరంగల్ నడిబొడ్డున 24 అంతస్తులతో ఆకాశమంత ఎత్తున సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించుకున్నం. నగరంలో హెల్త్ యూనివర్సిటీ పెట్టుకున్నం. పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మెగా టెక్స్‌టైల్ పార్క్ తెచ్చుకున్నం. జిల్లాకు ఐదు మెడికల్ కాలేజీలు తెచ్చుకున్నం. ములుగు, భూపాలపల్లి, నర్సంపేట, మహబూబాబాద్, జనగామల్లో కొత్తగా మెడికల్ కాలేజీలు పెట్టుకున్నం. ఇవన్నీ మీ సాక్షిగనే జరిగినయ్' అని కేసీఆర్ అన్నారు.

'ఇప్పుడున్న ముఖ్యమంత్రి చిత్రవిచిత్ర మాటలు మాట్లాడుతున్నడు. వరంగల్‌కు కాళేశ్వరం నీళ్లే రాలేదు అంటడు. మరె మన నర్సంపేటలో, భూపాలపల్లిలో, మహబూబాబాద్‌లో, డోర్నకల్‌లో, పరకాలలో, వర్ధన్నపేటలో, పాలకుర్తిలో ఎక్కడి నుంచి వచ్చినయ్ నీళ్లు..? అంతకుముందు కాంగ్రెస్ రాజ్యంలో శ్రీరాంసాగర్ స్టేజ్-2 ద్వారా దశాబ్దాలు గడిచినా బొట్టు నీళ్లు రాలేదు. మీ సహకారంతో తెలంగాణ సాధించుకున్న తర్వాత కష్టపడి అన్ని పూర్తిచేసి మధ్యలో కాళేశ్వరం నిర్మాణం చేస్తే వరంగల్ జిల్లాకు నీళు వచ్చినయ్. బ్రహ్మాండమైన పసిడి రాశుల లాంటి పంటలు పండినయ్' అని కేసీఆర్ చెప్పారు

# మండుతున్న తెలంగాణ

- రోళ్లు పలిగేలా ఎండలు..
- అధిక ఉష్ణోగ్రతలకు తోడు వడగాలులు
- అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 45.4 డిగ్రీలు..!




హైదరాబాద్ (ప్రజా మంటలు):
తెలంగాణవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. మధ్యాహ్ననికే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. ఎండలతో జనం జంకుతున్నారు. మరో వైపు రాగల ఐదురోజుల్లోనూ వేడి, తేమ వాతావరణ పరిస్థితులు ఉంటాయని.. అదే సమయంలో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగానే నమోదయ్యాయి. ఆదివారం నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో అత్యధికంగా 45.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని టీఎస్‌డీపీఎస్ తెలిపింది.ఆ తర్వాత అశ్వాపురం (కొత్తగూడెం) 45.3, మంగపేట (ములుగు) 45.3, తిమ్మాపూర్ (నల్గొండ) 45.2, కొత్తపల్లి గోరి (భూపాలపల్లి) 45.2, ధర్మవరం (ములుగు) 45.2, ఇబ్రహీంపేట (నల్గొండ) 45.1, అలుబాక-జెడ్ (ములుగు) 45.1, పాన్గల్ (వనపర్తి) 45.1, మాటూర్ (నల్గొండ) 45.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ విభాగం వివరించింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాలలో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## భాజపా ఉల్లంఘనలపై ఎందుకు చర్యలేవి?

**- ఆప్ ప్రచార గీతాన్ని ఈసీ బ్యాన్ చేయడంపై దిల్లీ మంత్రి ఆతిశీ మండిపాటు**

దిల్లీ (ప్రజా మంటలు):తమ పార్టీ ప్రచార గీతాన్ని ఎన్నికల సంఘం నిషేధించిందని ఆప్ నేత, దిల్లీ మంత్రి ఆతిశీ ఆరోపించారు. భాజపా, ఈసీ తీరుపై ఆమె మండిపడ్డారు. దర్యాప్తు సంస్థలను, భాజపా ప్రభుత్వాన్ని పాటలో చెడుగా చూపించారని ఈసీ పేర్కొందని ఆమె తెలిపారు.అయితే.. తాము అలా చూపించలేదని చెప్పారు. ఈ విషయంపై ఎన్నికల సంఘం స్పందించలేదు."ఒక పార్టీ ప్రచార గీతంపై ఈసీ నిషేధం విధించడం బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. పాటలో భాజపాను ప్రస్తావించలేదు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించలేదు. వాస్తవాలనే గీతంగా రాయించాం" అని ఆతిశీ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. భాజపా ఉల్లంఘనలపై ఈసీ ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. రెండు నిమిషాల నిడివితో ఉన్న ఆప్ ప్రచార గీతాన్ని ఎమ్మెల్యే దిలీప్ పాండే రాసి, పాడారు. ఈ గీతాన్ని గురువారం పార్టీ ప్రధాన కార్యాలయంలో విడుదల చేశారు. తమ నేతలను జైలులో వేసినందుకు జవాబుగా ఆమ్ ఆద్మీపార్టీకి ఓటు వేస్తాం అని అర్థం వచ్చేలా ఈ పాటను రూపొందించారు.



# అబుదాబీ లో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్

**ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల సంస్మరణ దినం**

దుబాయి ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :
బ్రతికున్న వారి కోసం పోరాడుదాం - వివిధ గల్ఫ్ దేశల లో తెలంగాణ గల్ఫ్ కార్మికులు 88 లాక్షలొ పనిచేస్తున్నారని, అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవ సందర్భంగా చనిపోయిన వారిని స్మరించుకుందాం బ్రతికున్న వారికోసం పోరాడుదాం అనే నినాదంతో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ సమావేశం అయ్యారు, ,ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ మట్లాడుతూ, తెలంగాణ ఏర్పడిన ను%శీ%డి ఇప్పటి వరకు 2024 గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాలలో చనిపోయిన శవపేటికలు హైద్రాబాద్ కు రావడం జరిగిందనీ వారి కుటుంబాలను ప్రభుత్వాలే ఆదుకోవాలని కోరుతున్నామన్నారు అదేవిధంగా కోవిడ్ సమయంలో గల్ఫ్ నుండి ఇంటికి తిరిగి వచ్చిన వలస కార్మికులను కనీస అసరా ఇస్తూ వారిని ఆదుకునే అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. , ఎమిగ్రేషన్ యాక్టు 1983 ని ఆధునికీకరించాలి. చాలా ఏళ్లుగా న్యూ ఎమిగ్రేషన్ బిల్ పెండింగ్ లో ఉన్నదని, భారత దేశం నుంచి విదేశాలకు వెళ్లే ప్రతి పౌరుడి వివరాలను భారతీయ విమానాశ్రయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలని, అలాగే విదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని, భారతదేశంలో చదువుకుంటున్న గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఆయా విద్యా సంస్థలలో రిజర్వేషన్ కోటా అమలు చేయాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్న సామాజిక సంక్షేమ పథకాలలో గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న కార్మికులు, గల్ఫ్ దేశాల నుంచి వాపస్ వచ్చి గ్రామాలలో ఉన్న వారిని లబ్ధిదారులుగా పరిగణించాలి. రేషన్ కార్డు లేదనే సాకుతో సంక్షేమ పథకాలకు కర్మికులను దూరం చేయొద్దని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ కెంద్ర ప్రభుత్వాన్ని కొరారు.కార్యక్రమంలో ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ నాయకులు వి, సతోస్, పి, రఘు, కె, శ్రీనివాస్, డి, రమేష్ ప్రమోదు, రవి, కిషోర్,వివిధ ఉద్యోగులు , గల్ఫ్ కార్మికులు పాల్గోన్నారు.

## కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదం

**- పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మృతి**



కామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :
కామారెడ్డి -తాడ్వాయ్ రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ గౌడ్ అనే హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం చెందాడు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం, దేవాయిపల్లి గ్రామ శివారులో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారును లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రమాణిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ గౌడ్(45) మృతి చెందారు.కొద్ది రోజుల పాటు ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న 1995 బ్యాచ్‌కు చెందిన శ్రీనివాస్ గౌడ్ నిన్న రాత్రి కామారెడ్డి జిల్లా తాడ్వాయి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గతంలో గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో సైతం హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి సౌమ్యుడిగా పేరు సంపాదించుకున్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేన్‌కు బదిలీపై వెళ్లారు. శ్రీనివాస్ గౌడ్ సొంత గ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ కాగా గతంలోనే వారి కుటుంబం కామారెడ్డి లో స్థిరపడ్డారు. శ్రీనివాస్ గౌడ్ మృతి పట్ల ఎల్లారెడ్డి పేట రూరల్ సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎల్లారెడ్డి పేట ఎస్.ఐ రమాకాంత్ గంభీరావుపేట ఎస్ఐ రామ్మోహన్, కోనరా వుపేట ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# గుజరాత్ తీరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**- రూ.602 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు స్వాధీనం**

**- 14 మంది పాకిస్థానీయుల అరెస్టు**

దిల్లీ (ప్రజా మంటలు):
దేశంలో మరో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్‌ను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోఛేదించింది. భారత్‌లోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేయాలనుకున్న పాకిస్థానీయుల కుట్రల్ని భగ్నం చేసింది.యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా రూ.602 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను అధికారులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ తీరంలో ఏకంగా 86 కిలోల డ్రగ్స్‌ను అధికారులు సీజ్ చేశారు. నిందితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తుండగా ఎదురు కాల్పులకు పాల్పడ్డారు. వారిని చుట్టిముట్టిన అధికారులు 14 మందిని అరెస్టు చేశారు. వీరిని పాకిస్థాన్‌కు చెందిన వారిగా గుర్తించారు.ఇటీవల గుజరాత్, రాజస్థాన్‌లో రహస్యంగా నడుపుతున్న డ్రగ్ ల్యాబ్‌ల గుట్టును నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రట్టు చేసింది. ఈ ప్రాంతంలోని మూడు తయారీ కేంద్రాల నుంచి సుమారు రూ.300 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. ఈ ఘటన జరిగిన మరుసటి రోజే గుజరాత్ తీరంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపుతోంది.నిందితులను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తుండగా వారు ఎదురు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో వారిని చుట్టుముట్టిన అధికారులు 14 మంది పాకిస్థాన్ వ్యక్తులను చేశారు. ఈ ఆపరేషన్‌లో భారత తీరరక్షక దళానికి చెందిన రాజ్‌రతన్ నౌకను వినియోగించారు. మూడేళ్లలో ఇలాంటి 11 విజయవంతమైన ఆపరేషన్లు ఇండియన్ కోస్ట్ గార్డ్, యాంటీ టెర్రరిజం స్క్వాడ్ సంయుక్తంగా చేపట్టాయని ఐసీజీ తెలిపింది.ఇటీవల గుజరాత్, రాజస్థాన్‌లో రహస్యంగా నడుపుతున్న డ్రగ్ ల్యాబ్‌ల గుట్టును నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో రట్టు చేసింది. ఈ ప్రాంతంలోని మూడు తయారీ కేంద్రాల నుంచి సుమారు రూ.300 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకుంది. ఈ ఘటన జరిగిన మరుసటి రోజే గుజరాత్ తీరంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడటం కలకలం రేపుతోంది.



**పాకిస్థాన్ కుట్ర భగ్నం**

మార్చిలో కూడా ఇలాంటి భారీ ఆపరేషన్? చేపట్టింది ఇండియన్ కోస్ట్ గార్డ్?. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోతో కలిసి భారీ డ్రగ్ రాకెట్‌ను ఛేదించింది. భారత్‌లోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు సరఫరా చేయాలనుకున్న పాకిస్థానీయుల కుట్రల్ని భగ్నం చేసింది. ఔఅః, గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్, ఇండియన్ కోస్ట్‌గార్డ్ సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో రూ.480 కోట్లు విలువైన మాదక ద్రవ్యాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్‌లోని పోరుబందర్ తీరంలో నౌక నుంచి వాటిని సీజ్ చేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్ సరఫరాకు వీరు వినియోగించిన నౌక భారత్‌కు చెందినదిగా గుర్తించారు. దిల్లీ, పంజాబ్‌లకు మత్తు పదార్థాలు స్మగ్లింగ్ చేసేందుకు నిందితులు యత్నించినట్లు అధికారులు పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం ఈ లింక్?పై క్లిక్? చేయండి.



పట్టణంలోని మిషన్ కౌంపౌండ్ సి ఎస్ ఐ చర్చ్, థరూర్ క్యాంపు క్రిస్ట్ చర్చ్, గోవింద్ పల్లి ఏసురక్తం చర్చి, టి ఆర్ నగర్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎన్నికల ఇంచార్జి లోక బాపు రెడ్డి..

# తగ్గిన పోలింగ్ శాతం తో బిజేపి అధికారంలోకి రావడం కష్టమేనా ?

**•ఎన్నికల క్షేత్రంలో ఆర్ ఎస్ ఎస్ కనబడమలేదనే వార్తలు ఎంతవరకు నిజం ?**

**•ఎందుకు ఆర్ ఎస్ ఎస్ ముఖ్య నాయకులు ఎందుకు తెర వెనుకాకు వెళ్లారు ?**

(సిహెచ్ వి ప్రభాకర్ రావు)

ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నికల బరిలోకి దిగిన డబుల్ ఇంజన్ సర్కార్ రెండు దశల పోలింగ్ పూర్తి కావడంతో, ప్రస్తుత క్షేత్ర స్థాయి నుండి వస్తున్న వార్తలు బిజేపి అధినాయకత్వంలో ఆందోళన పెంచుతుందనే పచారం జరుగుతుంది. ఏమాత్రం బలంలేని, సరియైన నాయకత్వం, ఐక్యత లేని ప్రతిపక్షాన్ని సులువుగా ఓడించి, నెహ్రూ తరువాత మళ్ళీ మూడవసారి నరేంద్ర మోడి ప్రధాని అవుతాడాని అనుకున్న బిజేపి నాయకత్వానికి ఇప్పటి పరిస్థితులు అంతుపట్టడం లేదని, వివిధ కారణాల వల్ల పార్టీ కింది స్థాయి కార్యకర్తలలో అంతగా ఉత్సాహం కనబడక పోవడంతోనే పోలింగ్ శాతం తగ్గిందనే ప్రచారం జరుగుతుంది.

మొదటి దశ పోలింగ్ రోజు మొదటిసారిగా ప్రధాని నరేంద్ర మోడి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కేంద్ర కార్యాలయం ఉన్న నాగపూర్ లో రాత్రి పూట బస చేసి, పార్టీ నాయకులను కాదని, ఆర్ ఎస్ ఎస్




నాయకులను కలిసినట్లు, దాని తరువాతనే, రాజస్థాన్ లో మళ్ళీ హిందూ %-% ముస్లింల అంశాన్ని ప్రస్తావించినట్లు చెప్పుకొంటున్నారు. నిజానికి నాగపూర్ లో ఏం జరిగిందో ఎవరికి తెలియదు. రాజ్ భవన్ లో బస చేసిన ప్రధాని మోడి, కొంత మంది ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలను మాత్రమే కలిసినట్లు, చివరికి స్థానిక అభ్యర్థి, పార్టీ మాజీ అధ్యక్షుడు నితిన్ గడ్కరీ బీఅంటీ వారిని కూడా కలవ లేదనే తెలుస్తుంది.

వచ్చే సంవత్సరం వంద సంవత్సరాలు పూర్తి చేసుకొనున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, ఎంతో ఘనంగా టన శతావార్షికోత్సవాలను నిర్వహిస్తునట్లు మోద చెప్పుకొన్నా, ఇటీవలి కాలంలో, సర్ సంఘ చాలక మోహన్ భాగవత్, అలాంటి ఆలోచనలు ఏమి లేవని, శతావార్షికోత్సవాలు జరుపోకవ్వడం లేదని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పదేళ్ళ బిజేపి పాలనలో ఆర్ ఎస్ ఎస్ మూల సూత్రాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, కొంత మంది పెట్టుబడిదారుల చేతిలో బిజేపి బందీ అయిందనే భావం ఆర్ ఎస్ ఎస్ అధినాయకత్వంలో నాటుకొనడాని అనుకొంటున్నారు. పార్టీ సిద్దాంతలకు, ఆచరణకు ఆమడ దూరంలో ఉండే కాంగ్రెస్ నాయకులను పార్టీలో చేచుకొని, దశాబ్దాలపాటు తమ జీవితాలను పార్టీకి అంకితం చేసిన కార్యకర్తలనుపట్టించుకోకుండా, నాయకులను మోడి- అమిత్ షా లు తమ స్వంత ఏజండాతో పార్టీని నడుపుతున్నారని ఆర్ ఎస్ ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తుంది.

అధికారం ఎవరిదైనా, ఆర్ ఎస్ ఎస్ తన లక్ష్యాన్ని చేరుకోవడానికి, తనడంటూ ప్రత్యేక మార్గం ఎంచుకోంటుందని అందులోని పెద్దలు చెపుతుంటారు. అందుకే 1977 వరకు పరోక్షంగా ఆర్ ఎస్ ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు అందించిందని, కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో సహకరించిందని చెప్పుకొంటారు. ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు, నాయకులు గత పదేళ్ళ అధికారంలో ఎలాంటి లబ్ది పొందకపోవడమే కాకుండా, ఇన్నాళ్ళూ ఎవరైతే తమను ఇబ్బందుల పాలు చేశారో వారినే తెచ్చి, ప్రభుత్వంలో కూచోబెట్టడం కూడా కింది స్థాయి కార్యకర్తలలో నిరుత్సాహం పెనహిందాని, అందుకే ఎసయారీ ఎన్నికల్లో పూర్తిగా ఏమి పట్టనట్లు ఉన్నారని పార్టీలోని ఒక వర్గం చెప్పుకొంటుంది.

తగ్గిన వోట్ల వల్ల ఎవరికి లాభం ?

సాధారణంగా, ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత ఉంటే ఓటింగ్ శాతం పెరుగుతుందని, పెరిగిన వోట్లన్నీ ప్రతిపక్షాలవే అనే ఒక ప్రహకారం ఉండి. కానీ 2004, 2014 లలో కూడా ఓటింగ్ శాతం గతం కంటే తక్కువగానే నమోదైంది. అప్పుడు అధికారంలో ఉన్న బిజేపి (2004), కాంగ్రెస్ -యు పి ఏ (2014) లలో అధికారం కోల్పోయాయి. ప్రభుత్వాన్ని సమర్థించే సాంప్రదాయ వోటర్లు నిర్లిప్తతో ఓటింగ్ కు దూరం కావడం, ప్రతిపక్షాలకు రావలసిన వోట్లు రావడంతో ప్రభుత్వాలు కూలిపోయి, కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

మళ్ళీ ఈ సారి కూడా తక్కువ ఓటింగ్ నమోదు కావడం కూడా గత అనుభవాలను పునరావృతం చేస్తుందేమో అనే అనుమానం కూడా లేకపోలేదు. మొదటిదశ అనుభవంతో మోడి-షా లు ఎంత గట్టిగా కార్యకర్తలను ప్రోత్సహించినా, బెదిరించినా పరిస్థితిలో మాత్రం మార్పు రాలేదు. హిందీ రాష్ట్రాలలో కోల్పోయిన సీట్లను నాల్గవ దశలో జరగబోయే తేఊగు రాష్ట్రాలలో కొంత మేర భారతి చేసుకోవాలని భావిస్తున్న బిజేపి ఆశలు ఎంతవరకు నెరవేరుతాయో చూడాలి.

# పోషకాహారాన్ని తీసుకుందాం..
# అందరం ఆరోగ్యంగా ఉందాం..

ఒక దేశం యొక్క అభివృద్ధి ఆ దేశంలో ఉండే మానవ వనరులపై ఆధారపడి ఉంటుంది. అక్కడ ఉండే ప్రజలు యొక్క ఆరోగ్య స్థాయి ఆ దేశం యొక్క అభివృద్ధిని నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మంచి పోషకాహారం తీసుకున్న ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. ఐతే అందరూ సరైన పోషకాహారాన్ని అన్ని సమయాలలో తీసుకోలేరు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. శరీర ఆరోగ్యానికి పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, మొదలైనవి అత్యంతావశ్యకం. ఇవి మానవుని శరీరంలో అవసరమైనంత స్థాయిలో లేకపోవడాన్ని పోషకాహార లోపం అని చెప్పొచ్చు. పోషకాహార లోపం అనే పదం పోషకాహార లోపం ,అధిక పోషణ రెండింటినీ కలిగి ఉంటుంది. పోషకాహార లోపం అనేది శరీరంలో అవసరమైన పోషకాల లోపాన్ని సూచిస్తుంది, అయితే అధిక పోషకాహారం అధిక పోషకాలను సూచిస్తుంది. పోషకాహార లోపం లేదా అధిక పోషణ అనేది పెద్దలతో పోల్చితే పిల్లలలోనే అధికంగా ఉంటుంది. పిల్లలలో వయస్సుకు తగిన ఎత్తు లేకపోవడం, ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం , వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం అనేవి పోషకాహార లోపాన్ని తెలియజేస్తాయి.

ఐక్యరాజ్య సమితి యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నివేదిక (ద సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ రిపోర్ట్ ) 2023 ప్రకారం

ప్రపంచవ్యాప్తంగా 720 మిలియన్ల నుండి 811 మిలియన్ల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు, 2019లో కంటే వీరు దాదాపు 161 మిలియన్లు ఎక్కువ. అలాగే 2020లో, 2.4 బిలియన్ల మంది ప్రజలు అంటే ప్రపంచ జనాభాలో 30 శాతం కంటే ఎక్కువ మంది, మధ్యస్థంగా లేదా తీవ్రంగా ఆహార-అసురక్షితంగా తగిన ఆహారాన్ని సక్రమంగా పొందడం లేదు. ప్రపంచవ్యాప్త ప్రయత్నాలు ఉన్నప్పటికీ, 2022లో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 45 మిలియన్ల మంది పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేరని అంచనా వేయబడింది. 148 మిలియన్ల మంది వయస్సుకు తగ్గ ఎత్తు లేరు.37 మిలియన్లు మంది అధిక బరువు కలిగి ఉన్నారు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సృష్టించడం అనే లక్ష్యాన్ని సాధనలో ఇవన్నీ అడ్డంకిగా నిలుస్తున్నాయి.




**మన దేశ పరిస్థితి:**

ఇక మన దేశం పరిస్థితి చూస్తే ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు మంది భారతీయులే ఉండటంతో, ప్రపంచంలోనే పిల్లల పోషకాహార లోపం ఉన్నవారిలో భారతదేశం ఒకటి. భారత ప్రభుత్వ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే( ఎన్.ఎఫ్.హెచ్.యస్ )5 ప్రకారం, 'ఐదేళ్లలోపు పిల్లలలో ముప్పై-ఆరు శాతం మంది వయస్సుకు తగ్గ ఎత్తు, 19 శాతం మంది ఎత్తుకు తగ్గ బరువు ,32 శాతం మంది వయస్సుకు తగ్గ బరువు లేరని తెలిపింది. మూడు శాతం మంది అధిక బరువు కలిగి ఉన్నారు. చదువు లేని తల్లులకు పుట్టిన పిల్లలు అత్యల్ప సంపదలో ఉన్న పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఐదు సంవత్సరాల పిల్లల్లో రక్త హీనత కలవారు 67 శాతం మంది ఉన్నారు. ఈ సంఖ్య ఎన్.ఎఫ్.హెచ్.యస్ 4 లో 59 శాతం ఉంది. 50 సం.ల కంటే తక్కువ ఉన్న పురుషులలో 25 శాతం మంది, స్త్రీలలో 57 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. 50 ఏళ్లలోపు స్త్రీలలో 19%, పురుషులలో 16% మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు, అయితే 24% స్త్రీలు మరియు 23% పురుషులు ఊబకాయానికి గురవుతున్నారు. అలాగే, 1.38 బిలియన్ల జనాభాలో దాదాపు 40% మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. మహారాష్ట్ర తర్వాత బీహార్ గుజరాత్‌లలో దేశంలోని పిల్లల్లో పోషకాహార లోపం అత్యంత దారుణంగా ఉంది. మిజోరాం, సిక్కిం మణిపూర్ వంటి అత్యల్ప పోషకాహారలోపం ఉన్న రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందిన దేశాల కంటే పోషకాహార లోపం రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి.

**దీనికి గల కారణాలు:**

కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం. వీరిలో కొనుగోలు శక్తి తక్కువగా ఉండడం వలన సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. ఇక కొంత మందిలో పోషకాహారం మీద తగిన చైతన్యం లేదు. అలాగే మలేరియా, అతిసారం వంటి అంటువ్యాధులు పోషకాహార లోపానికి కారణమవుతున్నాయి. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం. కాని వారికి సరైన అవగాహన లేక పోషకాహారలోపానికి గురగుచున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలు తక్కువ ఆహారాన్ని తీసుకోవడం కూడా ఒక కారణం. ఇంకా అనాథ పిల్లలు , ఎవరూ లేని వృద్ధులు మొదలైనవారు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురవుతున్నారు. ఇంకా గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు, మురికివాడల్లో నివాసం ఉన్నవారు, సంచార జాతులవారు మొదలైన వారికి తగినంత ఆర్థిక పరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు. ఇంకో కోణంలో చూస్తే ఎగువ మధ్య తరగతి , ఎగువ తరగతి ప్రజలలో కూడా పోషకాహార లోపం ఉంటుంది. తగినంత సంపాదన ఉన్నా కూడా వారి ఆహారపు అలవాట్లు వలన అంటే పాలిష్ చేసిన బియ్యం వాడడం,పిజ్జాలు బర్గర్లు తినడం, పని ఒత్తిడి వలన తగిన సమయంలో ఆహారాన్ని తీసుకోలేకపోవడం మొదలైనవి కారణాలుగా చెప్పొచ్చు.

**ప్రభుత్వాలు చేస్తున్న కృషి:**

దేశంలో ఈ లోపాన్ని తరిమి కొట్టడానికి కేంద్ర ప్రభుత్వం చాలా పథకాలు అమలు చేస్తుంది. వాటిలో కొన్ని పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలు, యుక్తవయస్సులో ఉన్న బాలికలు స్త్రీలలో తక్కువ బరువుతో పుట్టడం, కుంగుబాటు, పోషకాహార లోపం రక్తహీనతను తగ్గించడానికి కేంద్రం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను అమలు చేస్తుంది. ఇంకా పేదవారికి రేషన్ రూపంలో తగినంత ఆహారాన్ని రాష్ట్రాలు సరఫరా చేస్తున్నాయి. పాఠశాలలో పౌష్ఠికాహారాన్ని అందిస్తున్నాయి. అవసరమైన వారికి ఫోలిక్ ఆసిడ్, ఐరన్ టాబ్లెట్స్ ను అందజేస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వాలకి ప్రజల సహకారం అవసరం. ప్రతీ ఒక్కరం కూడా దీనిని రూపుమాపడనికి కృషి చేద్దాం.

జనక మోహన రావు దుంగ
8247045230

## ఇండియన్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా మొహమ్మద్ అజీమ్..

**కరీంనగర్ ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :**

ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా మొహమ్మద్ అజీమ్ ను నియమిస్తూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మొహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మనకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఇండియన్ యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్,పురుమల్ల శ్రీనివాస్,జిల్లా ఎమ్మెల్యేలకు, జిల్లా ప్రతినిధులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.




## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**హాసన్ పర్తి ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :**

మండల పరిధిలోని సుదనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కళ్లెపు శ్రవణ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా, రవ వర్ధన్నపేట శాసనసభ్యులు అధికారి కేఆర్ నాగరాజు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించిన ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట నరసింహారెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌరం చరణ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు, యూత్ అధ్యక్షుడు కొడపాక నరేష్ ఆళ్ల దేవేందర్ ఆకారపు దుర్గయ్య బోడ ప్రశాంత్ ఆళ్ల రాజు శివ సిద్దు స్రావన్ హరీష్ వెంకటేష్ మండల, గ్రామ, స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## మాది చేతల ప్రభుత్వం.. మాటల ప్రభుత్వం కాదు..

### కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం..

### జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్..

**జగిత్యాల ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :**



మాది చేతల ప్రభుత్వం.. మాటల ప్రభుత్వం కాదని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి టి జీవన్ రెడ్డికి ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని, తనను ఎంపీగా గెలిపిస్తే ఐదేళ్లు సేవకుడి గా పని చేస్తారని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 21 , 22 వార్డులలో పార్లమెంట్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డి కి మద్దతు గా ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షల వరకు పెంపుగాని, ఉచిత విద్యుత్ బిల్లులు కానీ, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేసిందన్నారు. అదేవిధంగా పార్లమెంటు ఎన్నికల తర్వాత పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఆరు లక్షల రూపాయలు అందిస్తామని, మహాలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలో భాగంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం చేస్తామని, రూ.4వేల పెన్షన్, రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. జగిత్యాల అభివృద్ధి పనులు పూర్తి చేసే బాధ్యత నాదని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.మాజీ మున్సిపల్ చైర్పర్సన్ టి. విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీతోనే నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి చెందుతుందని మాజీ మున్సిపల్ చైర్పర్సన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు టి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌నే కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు టి. విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, మాజీ కౌన్సిలర్లు ఎలిగేటి నర్సయ్య, అనుమల్ల చంద్రం, గాజుల రాజేందర్, నాయకులు సిరిపురం జితేందర్, తౌటు రాం చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు..

### వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ బలం రోజురోజుకు పుంచుకుంటుంది..

### వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కే. ఆర్ నాగరాజు

**హనుమకొండ ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :**



ఐనవోలు మండల పరిధిలోని కొండపర్తి గ్రామ బిఆర్ఎస్,బీజేపీ పార్టీల మరియు సబ్బండ వర్గాల నుంచి సుమారు 100 మందిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల సుమన్ ఆధ్వర్యంలో, గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పాత కొత్త అనే విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కష్టపడి మన అభ్యర్థి కడియం కావ్య భారీ మెజారిటీతో గెలిపించాలని అలాగే మన కాంగ్రెస్ పార్టీ రైతాంగం సంక్షేమానికి పని చేస్తుందని అన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ సుల్తాన్ వెంకన్న, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, మదాసు బాబు, యేసుబ్, మెరుగు వెంకన్న, పులిగేరు వెంకన్న, జల్లీల్ పాషా, మంద బాబు కాంగ్రెస్ పార్టలో చేరారు. కార్యక్రమంలో ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, కంటెస్టెడ్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి, ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య, రుద్వేగ్ రెడ్డిపాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నిక(ల)లు

అవినీతికి అసహనం ఎక్కువ
నిజాయితీకి నిదానం ఎక్కువ
కోరికకు కోపం ఎక్కువ
ఆశకు అంతం లేదెక్కడ
రాజకీయానికి రాజీ లేదక్కడ
పదవులకోసం పరువెందుకిక్కడ
విలువలకి తిలోదకాలు ఇవ్వటం
అధికారం కోసం పార్టీ మారటం
కార్యకర్తల కోసమే అంటూ రాగం
ఇసుకను పిండి నూనె తీయవచ్చు
పక్కింటిగోడ పంచాతి గెల్వవచ్చు నాయకుల
మనసు తెల్వవశమే ఇలను.
ఎన్నికలు తావచ్చిన వచ్చున్
ఎన్నిలకైపోయిన పోవున్
ఇచ్చిన మాటలు నీటి మూటలు కాగన్

బి.అనసూయ.
నిజామాబాద్

## జమ్మికుంట బులియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆకారపు రమేష్...

**జమ్మికుంట ఏప్రిల్ 28(ప్రజా మంటలు) :**

జమ్మికుంట బులియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఆకారపు రమేష్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కట్టుకోజుల మహేందర్ కార్యవర్గ సభ్యులు వినాయక గార్డెన్ లో జిల్లా బులియన్ అధ్యక్షులు వంగల రమేష్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. బుల్లియన్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం అందరి సహకారంతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ నా నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఉప్పుల భాస్కరాచారి, ఉపాధ్యక్షులు తేలుకుంట్ల తిరుపతి, కొదురుపాక హరిప్రసాద్, కాసుల శేషు, విజయగిరి సురేష్ కోశాధికారిగా చనుమల్ల సంజీవ్ కుమార్. సహాయ కార్యదర్శులు విజయగిరి శ్యాంసుందర్, విజేందర్ , ప్రచార కార్యదర్శులు కాసర్ల రవీంద్రచారి, ఎగ్గని శ్రీనివాస్, పున్నమాచారి, బస్సు చింటూ తదితరులు పాల్గొన్నారు.



## మండుటెండలో అనాథలు, నిరాశ్రయుల కోసం 251వ అన్నదాన కార్యక్రమము

**సికింద్రాబాద్ ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :**

భగ భగ మండుతున్న ఎండ తీవ్రతకు ఇబ్బందిపడుతూ ఆహారం కోసం అలమటిస్తూ ఫుట్ పాతులమీదనే ఆశ్రయం పొందుతున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి ఆహారాన్ని అందించాము. ఎండ తీవ్రతకు చాల ఇబ్బందులు ఎదురుకొంటున్నారు, ప్రభుత్వం చొరవ చేయించి ఈ అభాగ్యులకు ఆశ్రయం కలిపించాలని స్కై ఫౌండేషన్ విజ్ఞప్తి చేస్తుంది. ఈ 251వ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని,స్ సభ్యులు హరీష్ కుమార్, శుభం మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన తనుగుల ఎంపీటీసీ

**జమ్మికుంట ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :**

వాసాల రామస్వామి, ఆయన భార్య తనుగుల ఎంపీటీసీ వాసాల నిరోషా, కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వాసాల రామస్వామితో పాటు బిఎస్పీ పార్టీకి రాజీనామా చేసిన జమ్మికుంట మండల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్, వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్ ,జిల్లా కార్యదర్శి పుల్లాల నరేష్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు మేకమళ్ళ వెంకటేష్ ,మండల ముఖ్య నాయకులు సమిండ్ల సురేందర్ ,లద్దునూరి మధు ,కాసుల పవన్, శనిగరపు కుమార్ ,అదేవిధంగా తనుగుల BRS పార్టీ నుంచి జెక్కే రాజేష్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరిని బల్మూరి వెంకట్ పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు.



## మోసగాన్ని నమ్మొద్దు.. ఓటును అమ్మొద్దు..!



ఓటును కొనేవాడు ద్రోహి...
అమ్మేవాడు దోషి...
నిజాయితీగా వేసేవాడు మనిషి ...!
ఓటును అమ్మి ఖూనీ చెయ్యకు ప్రజాస్వామ్యాన్ని...
పెంచి పోషించకు ధనస్వామ్యాన్ని...!
దేనితోనూ కొనలేనిది ఓటు...
దాన్నే అమ్మేస్తున్నావంటే
అదెంత సిగ్గుచేటు...!
అయిదేళ్ల నీ భవిత
కాదోయ్‌జి
ఎవరో ఇచ్చే
కల్లు ముంత...
సిరా చుక్కతో రాసే జాతకాన్ని
సారా చుక్కతో మర్చేస్తావా...!
అన్నదాత ఇంట చెమట తడి
ఓటును అమ్మిన కొంపలో చిత్తడి చిత్తడి...!
ఓటును అమ్మగా వచ్చిన నోటు కదా...
కనిపించడం లేదా
రక్తం మరక...
నీది కాకపోవచ్చునేమో
ఆ రక్తం...
కానీ ఖచ్చితంగా నీలాంటి
ఓ బడుగు జీవిదే...
ఎంత కడిగినా పోదు చూడు...!
ఓటును కొనవచ్చే దుర్మార్గుడిని ఒక్కసారి తరిమి
కొట్టి చూడు...
ఎంత గర్వంగా అనిపిస్తుందో...
దేశం కోసం యుద్ధం గెలిచినంత...!

- సంత్ స్వామి పొన్నాల గౌరీశంకర్.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ బ్రౌజింగ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## మంచి బీజాలు నాటాలి



స్కూల్లోకి హడావిడిగా వచ్చింది రమ మేడమ్. రమా మేడమ్ వస్తూనే టీచర్లందరూ లేచి నిలబడి 'గుడ్మారింగ్ మేడమ్' అన్నారు "నాకీరోజు కొద్దిగా లేటయ్యింది. ప్రేయర్ ముగించారా" అని టీచర్లతో అంటూ తన సీట్లో కూర్చుంది. ఆ స్కూలుకు ప్రిన్సిపాల్ రమా మేడమ్. ఆదొక ప్రేవేటు స్కూలు. యాజమాన్యం చెప్పినట్లుగా నడుచుకునే మంచి ప్రిన్సిపాల్ టీచర్లందరినీ ఒక్క కంటి చూపుతోనే తన మాట వినేలా చేసుకుంటుంది. ఆమె ఒక్క మాట చెప్పిందంటే దానికి ఎవరూ ఎదురు చెప్పరు. అలా స్టాఫ్ ను కంట్రోల్ లో పెట్టుకున్నది

మేడమ్! మీ కోసం కిరీటి వాళ్ళమ్మ ఎదురు చూస్తున్నది. మీతో మాట్లాడాలని రెండు రోజులుగా అడుగుతున్నది. "మీరు బిజీగా ఉండటం వల్ల మీ దగ్గరకు పంపించలే" అని శిరీష టీచర్ వచ్చి ప్రిన్సిపాల్ తో చెప్పింది.

సరే పంపించు మాట్లాడుతాను ఏమైనా కంప్లెయింట్లా ఏమిటి ? ఈ పేరెంట్స్ ఎప్పుడూ ఏదో సమస్యలు అంటూ టేబుల్ మీద కాగితాలు సర్దుకోసాగింది.

శిరీష టీచర్ చెప్పడంతో కిరీటి వాళ్ళమ్మ ప్రిన్సిపాల్ రూమ్లోకి అడుగుపెట్టింది. ప్రిన్సిపాల్ రమా మెడమ్ "ఆ చెప్పండి ఏమిటి ఏదైనా సమస్యా" అని నవ్వుతూ అడిగింది. అవును మేడమ్ రెండు రోజుల నుంచి మీతో మాట్లాడాలనుకుంటున్నాను మీరు బిజీగా ఉన్నారని చెప్పడంతో కలవలేక పోయాను అంటూ అగింది.

"సరే చెప్పండి! మీ అబ్బాయి ఎలా ఉన్నాడు. రోజూ స్కూలుకు వస్తున్నాడా" అని ప్రిన్సిపాల్ అడిగింది. మేడమ్ రోజు స్కూల్లో మా అబ్బాయిని మిగతా పిల్లలు ఏడిపిస్తున్నారు మేడమ్. మా అబ్బాయి పుస్తకాలు తీసుకెళ్ళి ఎక్కడో దాచిపెట్టి రాసుకోనివ్వకుండా చేస్తున్నారు. క్లాసులో అల్లరి చేయకపోయినా బోర్డు మీద పేరు రాసిపెట్టి టీచరు చేత కొట్టిస్తున్నారు. డ్రిల్లు పీరియడులో పరిగెత్తేటపుడు కాలు అడ్డం పెట్టి పడేయటం కూడా చేస్తున్నారు. అలాగే వేరే వాళ్ళ పుస్తకాలు తీసుకొచ్చి మా అబ్బాయి బ్యాగులో పెట్టి పుస్తకాలు దొంగిలించినట్లు గా ముద్ర వేస్తున్నారు. మీరు కొద్దిగా చూడాలి మేడమ్. అంటూ కిరీటి వాళ్ళమ్మ నిదానంగా చెప్పింది.

ఇంత సేపు చెప్తుంటే ప్రిన్సిపాల్ చాలా అసహనంగా వింటోంది. "ఇలాంటివి ప్రతి స్కూల్లోనూ ఉంటాయి. ఆ పిల్లలు అలా ఏడిపిస్తుంటే మీ అబ్బాయి ఏంచేస్తున్నాడు. ఏడుస్తూ, కూర్చున్నాడా. వాళ్ళలో అడ్జస్ట్ అవటం నేర్చుకోవాలి. అంతేకానీ వాళ్ళని కోప్పడుతుంటే ఎలాగ మీరు మీ అబ్బాయికి తెలివి తీరులు నేర్పాలి " అన్నది ప్రిన్సిపాల్.

"మేడమ్! ఇప్పుడే కదా ఇల్లు వదిలి అమ్మ ఒడి వదిలి స్కూల్లో అడుగుపెట్టింది. మెల్లగా నేర్చుకుంటాడు. అప్పటి దాకా రౌడీ పిల్లల బారి నుండి టీచర్లు కాపాడాలి కదా! తప్పు చేస్తే పక్కనోళ్ళ జోలికి వెళ్తే టీచరు శిక్షిస్తుందని భయముండాలి కదా మేడమ్ . కొద్దిగా మందలిస్తే బాగుంటుంది" అన్నది కిరీటి వాళ్ళమ్మ.

వాళ్ళను మందలించమని చెప్పడానికి మీరెవరు? ఆ పిల్లల తల్లిదండ్రులు కూడా కంప్లయింట్ ఇవ్వరా? మీ అబ్బాయికి కొద్దిగా తెలివిగా ఉండమని నేర్పించండి. స్కూల్లో ఇలా మందమతిగా ఉంటే ఎలా. వేరే వాళ్ళ పుస్తకాలు తెచ్చి మీ అబ్బాయి బ్యాగులో పెడుతుంటే చూస్తూ ఏం చేస్తున్నాడు. అడ్డం వెళ్ళాలి కదా " అంటూ కొద్ది కోపంతో అడిగింది ప్రిన్సిపాల్.

"మేడమ్! ఇవి వా పుస్తకాలు కాదు అంటూ చెప్పాడంట మేడమ్. అయినా వాళ్ళ సెకండ్ క్లాసు పిల్లలు మా అబ్బాయి ఇప్పుడే ఎల్ కె జీ లో జాయిన్ అయ్యాడు. పెద్ద క్లాసు పిల్లలంటే భయం ఉటుంది కదా ! చెప్తూ ఉంది కిరిటి వాళ్ళమ్మ.

ఈ రోజుల్లో ఇంత అమాయకంగా పెంచితే ఎలాగమ్మా ముందు మీరు పిల్లల్నేలా పెంచాలో నేర్చుకోవాలి అప్పుడు స్కూల్లో టీచర్లేలా మసులుకోవాలో చెబుదురు గానీ ! అన్నది ప్రిన్సిపాల్ విసుగ్గా.

అంతలో క్లాస్ టీచర్ శిరీష వచ్చి "వీల్లబ్బాయి ఎక్కడ కూర్చోబెడితే అక్కడే ఉంటాడు మేడమ్. ఉత్త ముద్దపప్పు ఎవరైనా కొడితే తిరిగి కొట్టడం, ఎవరైనా తిడితే తిరిగి తిట్టడం ఏమీ చేతకాదు" అంటూ ఎగతాలిగా మాట్లాడింది.

చూడండి మేడమ్! మీరు మంచితనాని చేతకానితనంగా చిత్రీకరిస్తున్నారు . మాటకు మాట, దెబ్బకు దెబ్బ వేసే పిల్లలే మెచ్చుకుంటున్నారు. అందరూ అలాంటి రౌడీ మనస్తత్వం ఉన్న పిల్లలే ఉండరు. ఎవరి పని వాళ్ళు చేసుకుని పోయే వాళ్ళంటారు. కొంత మంది పక్కవారి విషయాల్లో జోక్యం చేసుకునే వాళ్ళంటారు. ఒకే స్కూల్లో చదువుతున్నంత మాత్రాన పక్క పిల్లల్ని కొట్టాలని లేదు. ఒక టీచరుగా ఇలాంటి పనులను సమర్థించకూడదు. సున్నిత మనస్కులకు స్కూళ్ళలో రక్షణ లేకపోవడం వల్లే మా అబ్బాయి లాంటి వాళ్ళూ ఎదురు తిరగడం నేర్చుకుంటారు. తద్వారా ఫలితం ఏమవుతుంది. అందరూ రౌడీ పిల్లలే అవుతారు ఎవరైనా మనల్ని కొడితే టీచర్ న్యాయం చేయదు మనమే ఎదురు తిరగాలి అనే ఆలోచన ఆ పసి మెదళ్ళలో మీరు నింపుతున్నారు. రేపు సమాజంలో వీళ్ళేకదా లాయర్లు జడ్జీలు అయ్యేది . అప్పుడు కూడా ఇలాంటి ధోరణినే అవలంబిస్తారు. అప్పుడు సమాజంలో మంచి ఎక్కడ మిగులుతుంది . అంతా దుర్మార్గమే రాజ్యమేలుతుంది. 'సమాజంలో రౌడీ మనస్తత్వం వాళ్ళ నుంచి సున్నిత మనస్కుల్ని కాపాడేందుకే ఇంత పెద్ద పోలీసు వ్యవస్థ కోర్టు వ్యవస్థలు ఉన్నాయి. మొలకగా ఉన్నప్పుడు వేసే బీజమే మొలకెత్తి, వృక్షమువుతుంది. ఎవరి జోలికయినా అనవసరంగా వెళితే టీచర్ ఊరుకోదు' అనే అలోచన వాళ్ళ మెదడులో పడితే కదా ! భవిష్యత్తులో సమాజంలో మంచిగా ప్రవర్తించగలిగేది ముందు ముందు న్యాయవవస్థ బాగుండాలంటే పసిపిల్లల్లో మంచి విత్తనాలు నాటాలి. నా మాటలు బాగా ఆలోచించండి. మేడమ్" అని సుదీర్ఘంగా ఉపన్యాస మిచ్చింది కిరీటి వాళ్ళమ్మ.

ప్రిన్సిపాల్ లో కొద్దిగా ఆలోచన మొదలయింది. వెంటనే క్లాసును జాగ్రత్తగా చూసుకోమని శిరీష టీచరేకు చెప్పింది.

కిరీటి వాళ్ళమ్మ చాలా సంతోషపడింది. ఈరోజు ఒక్కొక్కరిలో మార్పు వస్తే రేపు అది పదింతలు అవుతుంది. మంచి సమాజాన్ని ఊహించుకుంటూ ఇంటివైపు అడుగులు వేసింది.

డా. కందేపి రాణీప్రసాద్

## దేశాలు పౌరుల గురించి ఆలోచించడం లేదు



యుద్ధం అంటే నేడు దేశాలు ఆసక్తి చూపిస్తున్నట్లు ఉన్నాయి. వాటికి ప్రతిష్టే ముఖ్యమైంది. యుద్ధం చేస్తున్న ఏ దేశం కూడ పౌరుల గురించి పట్టనట్లు ఉంది.

పలు చోట్ల శవాలే దర్శనమిస్తున్నాయి. గాజ, రఫా, ఉక్రెన్ దేశాలలో అడుగడుగునా శవాలే కనిపిస్తున్నాయి. ఇది గుండెలను పిండేసే సన్నివేశం. ఆర్త నాదలతో చూపరులను కంట తడి పెట్టిస్తోంది. ఇక గాయల పాలైన వాళ్ళ బాధలు వర్ణనాతీతం. ఇజ్రాయెల్ కైతే కనికరమే లేకుండా పోయింది. బాధితులు సేదతీరుతున్న శిబిరాలపై దాడి చేయడం, బాధితులకు ఆహారం అందించే వారి పట్ల దాడి చేయడం క్షమించరాని నేరం. మానవతా దృక్పదమే దానికి లేకుండా పోయింది. పొరపాటులో ఆహారం అందించే వారి పట్ల మేము దాడి చేశాం, అని వివరణ ఇచ్చుకుంది.

చేతులు కాలాక ఆకులు పట్టు కోవడం అంటే ఇదే. ఇక దాదాపు రెండు సంవత్సరాల నుంచి జరుగుచున్న రష్యా, ఉక్రెన్ యుద్ధం ఆగే వాతావరణం కనిపించడం లేదు. అక్కడ పౌర నివాస ప్రాంతాలు బిక్కు బిక్కు మనే, ఎప్పుడు ఏమి జరుగుతుందోననె మిషతో ఉన్నాయి. ఏ క్షణంలో ఏమి జరుగుతుందో తెలియడం లేదు. ఒక వైపు ఇజ్రాయెల్, ఇరాన్ దేశాలలో ఉద్రిక్త పరిస్థితులలో ఉన్నాయి. ఇరాన్ చాలా ప్రమాద కరి దేశం, వారికి పౌరుల సంక్షేమం ముఖ్యం అనే ధోరణిలో ఉన్నాయి. ఇదేమి పట్టనట్లుగా ఇజ్రాయెల్ వ్యవహరిస్తోంది. ఇటీవల ఇజ్రాయెల్ ప్రయోగించిన డ్రోన్లను చూసి అవి మా దేశ పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు అని చెప్పడం చుస్తే, ఆ దేశానికి పౌరులు, పిల్లల పట్ల ఎంత మమకారం ఉందొ అర్ధం అవుతోంది.

ఇరాన్ చెప్పే మాటలు వింటుంటే ఎవరికైనా భీతి కలుగుతుంది. ఇజ్రాయెల్ ను లేకుండా చేస్తాం అని ప్రకటన చేసింది. ఇక ఇజ్రాయెల్ మౌనంగా ఉంటే మేలు.

ఇక్కడ ఆ దేశాన్ని తక్కువ చేసి మాట్లాడటం కాదు. ప్రతి దాడులు చేస్తే వచ్చే నష్టం ఎవరికీ మంచిది కాదు. పెద్ద పెద్ద భవంతులు కూలిపోతాయి. ఆర్ధిక పరిస్థితి అడుగంటుతుంది. దేశ ప్రగతి నిలిచిపోతుంది. దేశ నాయకుల ఆలోచనలు పరిపాలన పై కేంద్రికరించకుండా యుద్ధం పై ఆలోచనలు చేస్తూవుంటారు. వారి లెక్క అంతా నష్టం ఏ మేరకు సంభవించింది అనే ఆలోచన లో ఉంటారు. వాటి పునర్నిర్మాణం ఆలోచించరు. ప్రస్తుతం యుద్ధం చేస్తున్న దేశాలు తగ్గాలి. దాడులు, ప్రతి దాడులు, పౌరుల మరణాలు, గర్భిణీ స్త్రీల మరణాలు, వృద్దుల అగ చాట్లు మొదలయిన వాటితో సతమత మౌతున్నాయి. ఈ పాలకులకు పౌరుల భద్రత పట్టదా!అని పిస్తుంది. ఏలికలు బాగుంటే చాలు సామాన్య ప్రజలు ఏమైపోయిన దిక్కు లేదు అనే ధోరణిలో ఉన్నాయి. నేడు ఎక్కువగా గాజ, రాఫా లలో మరణించింది సామాన్యులే.

అయినా ఇజ్రాయెల్ వెనక్కి తగ్గడం లేదు. మా బంధీలను హమాస్ విడిచి పెట్టేంత వరకు ఈ దాడి కొనసాగుతానే ఉంటుంది అని చెప్పడం చుస్తే ఆ దేశ పౌరులు భీతిల్లి పోతున్నారు. మాములుగా ఒక కట్టడం కట్టుకుంటేనే సరంజామ ఇంటి ముందు ఉంటుంది. అటువంటిది ఇక భవంతులు కూలిపోతే శిధిలాలు, అక్కడి నిర్మాణాలు, ఆ ప్రాంత నివాసితుల భవనాలు, ఇళ్ళు అక్కడ మరణించిన వాళ్ళు, గాయల పాలైన వాళ్ళు, లేవలేని రోగులు, చిన్నారి పాలు తాగే పసికందులు వారు చేసే రోదనలు ఎవరికీ పట్టవు. ఎంత సేపు ఆ దాడి చేశాం, ఈ దాడి చేశాం అనే మాటలు తప్పా పౌరుల గురించి పట్టించుకునే నాథుడే లేదు. ఇక్కడ రష్యాను గురించి చెప్పుకోవాలి. సామ్య వాద దేశంగా గుర్తింపు పొందింది. సామ్య వాదంలో పౌరుల సంక్షేమమే ముఖ్యం. అటువంటి దేశం లో ఉక్రెన్ దాడిలో మరణించిన వాళు ళ కోకొల్లలు. రష్యా దాడిలో కూడ పౌరుల మరణాలు రెట్టింపు స్థాయి లో ఉన్నాయి. ఇంత చేసి ఈ దేశాలు ఏమి సాధించాయి. ఇప్పటికీ దాడులు, ప్రతి దాడులతోనే పెట్రేగి పోతున్నాయి. నష్టపోయేది పౌరులే కదా. యుద్ధం చేస్తున్న దేశాలు ఒకటి గమనించాలి.

ఉదాహరణకు :

ఒక కుటుంబంలో వృద్ధులు ఉంటారు, పసి పిల్లలు ఉంటారు. ఆ కుటుంబాన్ని పోషిస్తున్న వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబాన్ని ఎవరు పోషిస్తారు. అతని భార్య శోకాన్ని ఎవరు ఓదారుస్తారు. ఒక వేళ కుటుంబ మొత్తం మరణిస్తే అది వేరే విషయం.అందరూ మరణించి పసి కందులు మిగిలితే వారి రోదన ఎవరికీ పడుతుంది. ఏమి అడగలేని స్థితిలో వాళ్ళు ఉంటారు. ఏడ్చి, ఏడ్చి వాళ్ళు సోమ్మ సిల్లి పోతారు. ఇటువంటి సన్నివేశాలు పాలకులకు కనికరం చూపవా!ఇది అందరిని వేదిస్తున్న ప్రశ్న. నేడు యుద్ధం చేస్తున్న దేశాలు వీటి గురించి ఆలోచించాలికనికరం చూపాలి. యుద్ధం పౌరులకు ఎటువంటి దీన స్థితి కలిగిస్తాయో
దేశాలు గ్రహించాలి.

కనీసం పిల్లల కోసమైన దాడులు చేయకుంటే బాగుంటుంది. దిక్కు మొక్కు లేని పిల్లలను ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ అయిన "బాలల సంక్షేమ సంస్థ " ఆదుకోవాలి. వారికి మెరుగైన జీవనం కల్పించాలి. ఇప్పటికయినా దేశాలు యుద్ధంకు ముగింపు పెడితే మేలు. మేము ఇక దాడులు చేయం, మీరు చేయకండి పౌరుల భద్రత మాకు ముఖ్యం అనే ప్రకటనలు చేయాలి. అన్ని దేశాలు అలాగే ప్రకటనలు చేస్తే విశ్వం బాగుంటుంది. కాని ఏ దేశం అటువంటి ప్రకటన చేయదు. చేస్తే మేము తగ్గాం అని వాటికి చిన్న తనం. ఇక్కడ బేషాజాలకు పోకూడదు. జరిగిన నష్టం ఏదో జరిగింది. "మాకు పౌరుల భద్రత ముఖ్యం " అని ప్రకటించే దేశాన్నే విజేతగా ప్రకటించాలి. ఆ దేశానికే సహాయ, సహకారాలు అందించాలి. యుద్ధమే ముఖ్యం అనుకునే దేశాలను ఒంటరి చేయాలి. అక్కడి పౌరులను తరలించాలి. అప్పుడే అటువంటి దేశ ఏలికలు ఒక దారికి వస్తారు, యుద్ధం అనే భీతి ఉండదు. కనుక దేశాలు పౌరుల సంక్షేమం, భద్రతకు ప్రాముఖ్య మిచ్చి ఇక శాంతి కొరకు ప్రయత్నిస్తాయి అని కోరుకుందాం.

-కనుమ ఎల్లారెడ్డి, ఆస్టిన్
అమెరికా,93915 23027.

## కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు...

జమ్మికుంట ఏప్రిల్ 28 (ప్రజా మంటలు) :



హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్ సమక్షంలో, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం, రామన్నపల్లి ,చెందిన బి.ఆర్.ఎస్.నాయకులు కార్యకర్తలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. ధర్మారం మాజీ సర్పంచ్ పైడిపల్లి ఆంజనేయులు గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ పొన్నం వెంకటరమణ, మేడిపల్లి శ్రీనివాస్, మేడిపల్లి శ్రీనివాస్, ఎసిసి డైరెక్టర్ పూరెల్లి భద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మారేపల్లి ఆంజనేయులు బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మరియు బీఎస్పీ జిల్లా నాయకులు అజయ్ కుమార్ జావాజీ చంద్రయ్య మాజీ వార్డు సభ్యులు మారేపల్లి రవి బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మారేపల్లి దేవేందర్ లారీ అసోసియేషన్ %వఇ%.జనరల్ సెక్రెటరీ ధర్మారం, భాగ్య, పుష్ప, జమ్మికుంట వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, మేడి మహేందర్, నల్లి అశోక్, పోలు అఖిల్, మరియు కాంగ్రెస్ నాయకులు ఏ సి ఎస్ వైస్ చైర్మన్ మేడిపల్లి మొగిలి పాల్గొన్నారు.

## తెలుగు హాస్య బ్రహ్మ భమిడిపాటి

ఏప్రిల్ 28...
భమిడిపాటి
కామేశ్వరరావు
జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

హాస్య చమత్కార యుక్త మాటలు, సంభాషణలు, రచనల కోసం జీవితాంతం తపించి, తపస్సు చేసి సిద్ధి పొందిన తాపసి భమిడిపాటి కామేశ్వర రావు. వాస్తవానికి ఆయన హాస్య సృష్టి కర్త. అందుకే హాస్య బ్రహ్మగా గుర్తింపు పొందారు. భమిడిపాటి కామేశ్వరరావు (ఏప్రిల్ 28, 1897 – ఆగష్టు 28, 1958) రచయిత, నటుడు, నాటక కర్త.

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ఏప్రిల్ 28, 1897 సంవత్సరంలో నరసావధానులు, లచ్చమ్మ దంపతులకు జన్మించారు. వీరు భీమవరంలో పాఠశాల విద్యను పూర్తి చేసి, ప్రతిభావంతులైన విద్యార్థులకిచ్చే ఉపకార వేతనం సహాయంతో, పిఠాపురం మహారాజా కళాశాలలో గణితంలో పట్టా పొందారు. తరువాత కొంత కాలం నరసాపురం, కాకినాడలలో ఉపాధ్యాయునిగా పని చేశారు. 1922లో ఎల్.టి పరీక్షలో ఉత్తీర్ణులై రాజమండ్రి వీరేశలింగం ఆస్తిక ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర అధ్యాపక పదవిలో స్థిరపడి, అదే పాఠశాలకు రెండు సంవత్సరాలు ప్రధానోపాధ్యాయ బాధ్యతలను కూడా నిర్వహించారు. ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వీరు చాలా నాటకాలు, నాటికలు, కథలు రచించారు. సమకాలీన సాంఘిక సమస్యలను తమ రచనలలో హాస్యరసాను రంజకంగా మలచిన ప్రజ్ఞాశాలి కావడం హాస్య బ్రహ్మ అని కొనియాడ బడ్డారు. త్యాగరాజు రచనలను, జీవితాన్ని చక్కగా పరిశీలించి రాగ, తాళ, వాద్యాలను ఆ గాయకుని భావానికి అనుగుణంగా సమకూర్చుకుని 'త్యాగ రాజు ఆత్మ విచారం' రచన చేశారు. తన అభిప్రాయాలకు అనుగుణంగా రచించిన తమ నాటకాలను రాజమండ్రి కళాశాల వార్షికోత్స వాలలో ఆయనే దర్శకత్వం వహించి ప్రదర్శించే వారు. ఆయన స్వయంగా నటులు కూడా. ద్విజేంద్ర లాల్ రచించిన 'చంద్రగుప్త'లో శక్తి సింహ పాత్ర పోషణ ద్వారా ఖ్యాతిని పొందారు.




కామేశ్వర రావు ఎక్కువగా నాటికలు ముఖ్యంగా హాస్య ప్రధానమైన రచనలు గావించారు. ఆయన నాటికలకు చాలాభాగం ఫ్రెంచి నాటక కర్త మోలియర్ వ్రాసిన నాటికలు ఆధారం. ఆయన అనేక విషయాల మీద వ్రాసిన వ్యాసాలు 20వ శతాబ్దపు మొదటి అర్ధ భాగము లోని సామాజిక పరిస్థితులను తెలియ చేస్తాయి. ఆయన హాస్యం చదువరికి చురుక్కు మనిపిస్తుంది. ఆయన ఉత్తమమైన హాస్య రచనలతో ఎందరినో మనసారా నవ్వించిన వీరు 1958, ఆగష్టు 28 న పరమపదించారు.